SUNRISE EDUCATIONAL HUB
ADILABAD
IIT - JEE / NEET
ADMISSIONS
CLOSING SOON
2025 - 26
Secure Your Spot. Time is running out!
ADDRESS: Near Nayara Petrol Pump, Dwaraka Nagar, Ravindra Nagar Colony, Adilabad
Contact NO. : 8309936686, 6281762501

www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 288 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శని వారం 31-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



2వ పేజీలో...

ఉగ్రవాదులు మరణిస్తే

## సంతాపమా?

**కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం**
**పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం**

న్యూఢిల్లీ,మే 30 : ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు.



ఉగ్రచర్యలకు ప్రతీకారం

తీర్చుకుంటామని

## వాగ్దానం చేసా

**వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా**
**ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం**
**బీహార్ పర్యటనలో ప్రధాని మోదీ**

2వ పేజీలో...

పట్నా,మే 30 : పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిం దని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణ గా ఉందని ఉగ్రవాదులు భావి స్తున్నారని, వారికి సైతం భార త్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నా రు. అందులో భాగంగా శుక్ర వారం ఆయన కరకట్‌లో నిర్వ హించిన భారీ ర్యాలీలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రధా ని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటార న్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు.



కంటితుడుపు మద్దతు

## ధరలు

**ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం**
**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**

న్యూఢిల్లీ,మే30 : వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేశమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు– ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది.

2వ పేజీలో...



2వ పేజీలో...

ఆపరేషన్ సిందూర్‌తో

పాక్‌కు గట్టిగా

## బుద్ధి చెప్పాం

**మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం**
**భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు**
**కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన**

శ్రీనగర్,మే 30 : పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హెచ్చ-చరించారు.ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు.



2వ పేజీలో...

నేవీ రంగంలోకి దిగివుంటే

## పాక్ ముక్కలయ్యేది

**నేవీ మౌనంగా ఉంటూనే శత్రువుకు దడ పుట్టించింది**
**ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్**

న్యూఢిల్లీ,మే 30 : పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు.



## కవిత పార్టీ..

హైదరాబాద్, మే 30: ఎప్పుడైతే గులాబీ సుప్రీమ్ ను ఉద్దేశించి కల్వకుంట్ల కవిత లేఖలు రాసిందో.. అప్పటినుంచి కారు పార్టీలో కుతకుతలు మొదలవుతున్నాయి. బయటికి పెద్దగా తెలియడం లేదు గాని.. లోపల మాత్రం ఊహించని పరిణామాలు వీటన్నింటినీ గులాబీ శ్రేణులు అత్యంత సులభంగా కొట్టిపారేస్తున్నాయి కానీ.. అంతకుమించి అనేలాగా ఏదో విస్ఫోటనం జరుగుతోంది. మీడియాలో వస్తున్నట్టుగానే.. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టుగానే కవిత ఒకవేళ సొంతంగా పార్టీ పెడితే పరిస్థితి ఎలా ఉంటుంది? కెసిఆర్ కు అది ఎలాంటి ఇబ్బందికరంగా మారుతుంది? కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి లాభం చేకూర్చుతుంది? అనే ప్రశ్నలు తెలంగాణలో హాట్ హాట్ చర్చకు కారణం అవుతున్నాయి. ఒకవేళ కవిత కనక పార్టీ నుంచి వెళ్ళిపోతే.. ఢిల్లీ మద్యం కుంభకోణం ముద్ర ఆమె రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికరంగా మారుతుందని కొందరు అంటున్నారు. అంతేకాదు కుటుంబ పార్టీ అనే ట్యాగ్ లైన్ కూడా దూరమవుతుందని.. పార్టీ ప్రయోజనాల కోసం కేసీఆర్ కుమార్తెను కూడా వదులుకున్నాడని.. బూస్ట్ పార్టీకి

ఎవరికి ప్లస్..

2వ పేజీలో...

## ఎవరికి మైనస్



2వ పేజీలో...

**ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ**
**కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం**
**కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ**
**ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు**

కాళేశ్వరంపై మరోమారు

## కుట్రలు

హైదరాబాద్,మే 30 : కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు.

# కవిత పార్టీ.. ఎవరికి ప్లస్... ఎవరికి మైనస్

మొదటిపేజీ తరువాయి...



ఒకవేళ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ ఢిల్లీ మద్యం కుంభకోణం తాలూకు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తే.. దానికి కెసిఆర్ కూడా సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది. ఎందుకంటే కవిత పార్టీ నుంచి బయటికి వస్తే కచ్చితంగా కొన్ని నిజాలు బయటికి తెలుస్తాయి. అవి కేసీఆర్ ను ఏదో చేస్తాయని కాదు.. కాకపోతే ఇప్పటికే ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్న పార్టీని మరింత గందరగోళంలోకి నెడతాయి. అప్పుడు కెసిఆర్ కు మరింత ఇబ్బందులు ఎదురవుతాయి. ఇక కేటీఆర్ కు కనుక పార్టీ సర్వ పగ్గాలు అప్పగిస్తే.. అప్పుడు ఆయన నాయకత్వం నచ్చని మరో కీలక వ్యక్తి బయటికి వచ్చి.. కవితతో కలిసి తిరుగుజెండా ఎగరవేస్తే మాత్రం అప్పుడు మరింత డోలాయమానం పార్టీకి ఎదురవుతుంది. ఇవన్నీ కెసిఆర్ చూస్తూ ఉంటారా.. ఊరకనే ఉంటారా.. ఈ ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి. మనదేశంలో పీవీ నరసింహారావు వంటి వ్యక్తి కోర్టుకు హాజరయ్యారు. కమిషన్ ముందు నిలబడ్డారు. ఆ లెక్కలోకి వస్తే కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావడం పెద్ద విషయం కాదు. కాకపోతే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ఇష్యూ ను జనంలోకి ఎలా తీసుకుపోతాడు అనేది చాలా ముఖ్యం. ఇప్పటికే కాలేశ్వరం జలాలు లేకుండా యాసంగిలో రికార్డు స్థాయిలో వరి పంట పండించామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాళేశ్వరం అలా కుంగిపోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాంబులు వేసి ఉండొచ్చని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇన్ని పరిణామాల మధ్య భవిష్యత్తు కాలంలో బిజెపితో కనుక కారు పార్టీ సయోధ్య కుదుర్చుకుంటే.. అప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో కెసిఆర్ ముఖాముఖి పోరాడాల్సి ఉంటుంది..ఇన్ని పరిణామాలు జరుగుతుంటే గులాబీ నాయకులు సైలెంట్ గా ఉన్నారు. కొంతమంది సోషల్ మీడియా యాక్టివిస్టులు నిశ్శబ్దాన్ని ఆశ్రయిస్తున్నారు. ఎందుకంటే ఇటీవల కల్వకుంట్ల కవిత రాసిన లేఖల వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ఆడిస్తున్న డ్రామాగా వారు ఆరోపించారు. కానీ స్వయంగా ఆ లేఖలను తానే రాశానని కల్వకుంట్ల కవిత ఒప్పుకోవడంతో వారంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. దీనికి తోడు అధిష్టానం నుంచి కూడా ఆదేశాలు రావడంతో ఎవరూ ఎటువంటి మాటలు మాట్లాడటం లేదు. అంతటి కేటీఆర్ కూడా ఏదో పరోక్షంగా వ్యాఖ్యానించాడు గాని.. నేరుగా మాట్లాడటానికి.. నేరుగా విమర్శలు చేయడానికి సాహసించలేదు. భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తు కాలంలో జరుగుతున్న మార్పులు ఎలాంటి ప్రభావం చూపిస్తోందో మరి చూడాలి

# కంటితుడుపు మద్దతు ధరలు

మొదటిపేజీ తరువాయి...

ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు- వ్యయం రూ.3135 కాగా, మోదీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోదీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు-బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 - 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# కూటమి అరాచక పాలనకు ఏడాది



## జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన జగన్ పిలుపు మేరకుకార్యక్రమాలు: సజ్జల


అమరావతి,మే 30 : రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చునేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు.. గతంలో మామకు వెన్నుపోటు- పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు- పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలసి సజ్జల ఆవిష్కరించారు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు- వేసిన ప్రజలకే వెన్నుపోటు- పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు- మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీలోని పార్క్ కబ్జా

రంగారెడ్డి: రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీలో 543 గజాల పార్కు స్థలాన్ని కబ్జాకు గురయింది. నకిలీ ఎల్ఆర్ఎస్ తో బహుళ అంతస్థుల భవనాన్నినిర్మిస్తున్నరని స్థానికులు ఆరోపించారు. కబ్జాదారులపై పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల చుట్టు తిరిగినఅక్రమార్కులవైపు వత్తసు పలుకు తున్నారని వారు అంటున్నారు.రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసీపిలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ వివరణ కోరిన కాలం దాటేస్తున్నారు.ఇదే అదునుగా అక్రమార్కుడు నాలుగు అంతస్తులకు పైగా నిర్మాణాలు చేపట్టారు. రాజేంద్రనగర్ బీజేపీ యువ మోర్చా కో కన్వీనర్ మగాని శివకుమార్ దక్షిణం జోన్ కమిషనర్ కార్యాలయంలో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. న్యూ గ్రీన్ సిటీకాలనీలో3816.89 గజాలతో ఫ్లాట్లు చేసారు. అందులో 543 గజాల పార్కు స్థలాన్ని వదిలిపెట్టారు. ఈపార్క్ పై కన్నేసి అట్టి పార్కు స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడు తున్నారు. నిర్మాణం కోసం తీసుకున్న పర్మిషన్ కూడా అక్రమపర్మిషన్, అని ఈ పార్కు స్థలాన్ని కాపాడాలని స్థానికుడు మగని శివ కోరారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం



మొదటిపేజీ తరువాయి...

వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

మొదటిపేజీ తరువాయి...

ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

మొదటిపేజీ తరువాయి...

కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

మొదటిపేజీ తరువాయి...

రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయిం ది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

## ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు.నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 30:** నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం టేకులపల్లిలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు గొల్లగట్టు, కన్నెపల్లి గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తహాశిల్దార్ శ్రావణ్కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో పారదర్శకంగా వ్యవహరించాలని,జాబితాలో అర్హత గల వారి వివరాలు మాత్రమే ఉండాలని తెలిపారు. టేకులపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో మొక్కలకు నీటిని అందించి జిల్లాలో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్లు లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం తహాశిల్దార్ కార్యాలయలని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి నిబంధనలకు లోబడి ధృవపత్రాలు జారీ చేయాలని తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారుల జాబితా రూపకల్పన పకడ్బంధీగా చేపట్టాలని, అనర్హుల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, చేర్పులు, మార్పుల కొరకు అందిన రేషన్కార్డుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల వివరాలతో జాబితా తయారు చేయాలని తెలిపారు. మండలంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీసీటు 6వ తేదీలోపు కన్ఫామ్ చేసుకోవాలి



ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

జననినాదం,బెల్లంపల్లి30: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6వ తేదీలోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొని సీటు కన్ఫామ్ చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి కోరారు. కళాశాలలో బిఏ, బీకాం టాక్సేషన్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ తదితర కోర్సులలో విద్యార్థులకు ఈనెల 29న సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు గమనించి మీసేవ సెంటర్లో గానీ, ఇంటర్నెట్ సెంటర్లో గానీ, కళాశాలలోని దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్లో గానీ సంప్రదించి వారు పొందిన డిగ్రీ సీటును కన్ఫామ్ చేసుకోవాలని సూచించారు. 6వ తేదీ దాటితే డిగ్రీ సీటును కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు వారి యొక్క ఒరిజినల్ టీసీ ని కళాశాలలో అందజేయాలని తెలిపారు. అలాగే రెండో విడత అడ్మిషన్ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. మిగిలి ఉన్న సీట్ల కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నంబర్ 9959269975లో సంప్రదించగలరని సూచించారు.

# లబ్దిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 30:** జిల్లాలలో అర్హులైన లబ్దిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రేషన్ డీలర్లు, ఈ-పాస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత అకాల వర్షాల పరిస్థితుల దృష్ట్యా రాబోయే 3నెలల కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ సన్న బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ డీలర్లు తమ చౌకధరల దుకాణాలను సమాయానుసారం తెరిచి ఉంచాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాము, ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుండి చౌకధరల దుకాణాల వరకు చేరే దాకా ధాన్యం తూకం విలువలో ఎలాంటి తేడాలు ఉండకూదని, చౌకధరల దుకాణాలకు చేరుకున్న ధాన్యం నిల్వలను ఉంచేందుకు సరిపడా స్థలం సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తారని, చౌకధరల దుకాణాల డీలర్లు స్టాక్ నిల్వలు, చౌకధరల దుకాణం నంబర్, డీలర్ పేరు, మొబైల్ నంబర్, రేషన్ షాప్ నిర్వహించే సమయం పూర్తి వివరాలతో నోటీస్ బోర్డు ఉండాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, గోనె సంచులు జాగ్రత్తగా నిర్వహించాలని, తూకం యంత్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఇతర నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు ఈ-పాస్ మిషన్ పని చేసే విధానాన్ని రేషన్ డీలర్లకు వివరించారు. కేటాయించిన ప్రకారం రేషన్ సన్నబియ్యం అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఈ-పాస్ ఇంజనీర్లు, రేషన్డీలర్లు పాల్గొన్నారు.

# పేదింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్



**జననినాదం,ఉట్నూర్30:** రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండలంలోని హీరాపూర్ (జే) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సబ్బండ వర్గాల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వంకృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'అటవీ అధికారుల పై చర్య తీసుకోవాలి'

### బెల్లంపల్లి ఆర్డీఓకు రైతుల విన్నపం



**జననినాదం,బెల్లంపల్లి 30:** వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారుల పై చర్య తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రైతులతో కలిసి బెల్లంపల్లి ఆర్డీఓ కార్యాలయం ఇన్చార్జి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోని సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖకు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు.అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.అటవీశాఖ అధికారులు రైతుల భూముల్లోకి రావద్దని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారుల పై కేసు నమోదు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్య, లింగయ్య, సతీష్, రాజయ్య, పర్వతాలు బాధిత రైతులు పాల్గొన్నారు.

# ఖరీదైనా 'రాజన్న' దర్శనం..!



**జననినాదం,వేములవాడ 30**: అయ్యా శివయ్య.. హరహర శంభో శంకర..!! దేవుడా.. నిను ఆరాదించని భక్తుడు ఎవ్వరూ ఉండరు. నిను కొలవని వారుండరు. పోచమ్మ తల్లి తర్వాత ప్రతి ఇంటి ఇలవేల్పువు నీవు. ప్రతి యేడాది కోసారి నీ దర్శన భాగ్యం కోసం వేస్తే ఏంటి తండ్రి మా తిప్పలు. మేం చేసిన తప్పులని అనుకోవాలా..? ఆలయ కమిటీ మాటున నీ సన్నిధిలో తిష్ట వేసిన పాలకవర్గం.. ఆలయ పూజారుల నిర్వాకం అనుకోవాలా..? అయ్యా రాజన్న.. నీ పేరు మాటున జరుగుతున్న అవినీతి తతంగాలను ఎందుకని పట్టించుకోవడం లేదు. నీకే శఠగోపం పెడుతున్నారని తెలిసీ నీ పవిత్ర శివలింగం పై చేసే జలాభిషేకంతోనే కన్నీరోడుతున్నావా తండ్రి. ఏమిటి వైపరిత్యం. ఎందుకీ దనదాహం..?? పోలీస్ కానిస్టేబుళ్ల నుండి మొదలు కోడలు కట్టే తంతు వరకు అవినీతి అక్రమాలే రాజ్యమేలుతోంటే.. ఒకింత మీ దర్శనం కోసం రావడం ఎందుకనే భావనలు పాదుకుంటున్నాయి. నీ దర్శన భాగ్యం సంగతలా ఉంచి నీ సన్నిధిలో జరిగే ప్రతి అవినీతి అక్రమ తంతు కలిచివేసినందునే ఈ నా కన్నీటి ఆవేదన.

**రాజన్నా.. తలనీలాల టిక్కెట్లు 50 రూపాయల..!**

నీ పవిత్రమైన దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు తలనీలాలు సమర్పించుకోవాలని యోచిస్తాడు. తలనీలాలు ఇచ్చి ముక్తి పొందొచ్చని ఆశీస్తాడు. అలాంటిది తలనీలాల టిక్కెట్టు ధర 50 రూపాయలు పెంచేయడం భావ్యమేనా..? కడు సామాన్య, కడుదీన పరిస్థితుల్లో ఉన్న వారి సంగతేమిటి..? మీరు 50 రూపాయలు పెట్టామన్నారా..? ఆలయ కమిటీ మాటున.. ఆ బాధ్యతల్లో తగులుతూన్న వారి పంపకాల పెంచారా..? ఎన్నెన్ని అక్రమాలు..! ఇప్పటి వరకు తిరుపతి పుణ్యక్షేత్రంలో చూశాం. ఇప్పుడా సంస్కృతి కొన్నేళ్లుగా రాజన్న సన్నిధికి కూడా పాకిందని మనసు తల్లడిల్లుతోంది. పది రూపాయలు ఉన్న తలనీలాల టిక్కెట్టు ధర 50 రూపాయలు, గుండు తీసిన వ్యక్తికి మరో 50 రూపాయలు ఇలా దేవుడు, భక్తి మాటున ఎవరికీ వారు చంకనేసుకుని జేబులు నింపుకుంటుంటే మీరు వహించేది మౌనమా..? పరోక్షంగా అందించే అధికారిక సహకారమా..?? ఈ పరిణామాన్ని చూసి ఏమనుకోవాలి..!? దేవుడి దర్శనానికి సంబరంగా వచ్చామని మురిసి పోవాలా..? జరిగే అక్రమాలను చూసి గుండె బాదుకోవాలా..?!

**కోనేటి స్నానానికి నోచుకోమా..?**

వేములవాడ రాజన్న దర్శన భాగ్యానికి వస్తున్నామంటే ఎనలేని ప్రీతి పాత్రులం అవుతామనే సంతషం ఉంటుంది. కానీ ఈ వైపరీత్యం ఏంటి తండ్రి నీ సన్నిధిలోని కోనేటిలో పుణ్య స్నానాలు చేసే అదఅష్టం కనుమరుగై ఎన్ని యేళ్ళు గడిచిపాయే. ఇలా చెంచాతో ఐదారు చుక్కల నీళ్ళు జిలకరించి డబ్బులు దండుకునే అవకాశం కూడా అక్కడి వారికి ఇచ్చారే.. వందలు, వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే వారికేది పుణ్య స్నానం. నీ కోనేటి స్నానం. ఇక కొబ్బరికాయ విషయానికి వస్తే తండ్రి ఒక్క దానికి నలభై రూపాయలా..? ఎక్కడైనా ఉందా ఈ రేటు..?! వీటన్నింటిని చూస్తూ శివలింగం రూపంలో ఎలా అక్కడ భరిస్తున్నావు తండ్రి. మా భక్తుల బాధలు ఆలకించు. మా మొర ఆలకించరా తండ్రి.. పువ్వుల్లో పెట్టుకుంటం. మీకు నివేదన, నైవేద్యం, ప్రసాదం.. మహా హారతి మాకు తెలిసిన పూజలతో నిను కొలుచుకుంటం. కాసుల కక్కుర్తిలో పడి నీ ప్రాకారాన్ని, ప్రసాదాన్ని అవినీతి పరం చేస్తే ఊరుకోం తండ్రి రాజన్న. ఇక కోడెల సంగతే వేరు. ఇచ్చిన టిక్కెట్లే మళ్ళీ ఇస్తూ మరో దోపిడీ.

**కనీసం తీర్థం పోసే గతి లేదు..!**

ప్రత్యేక దర్శనం 200 వందలు, తలనీలాలు 50, లడ్డూ 20, పులిహోర 15 రూపాయలు ఇలా ధరలతో ఆలయ ప్రాంగణం మొత్తం నిండి ఉంటుంది. కానీ భక్తుల సౌకర్యాలే చట్టబండలు అవుతాయి. క్యూలో మంచినీళ్ళు ఉండవు. అంతెందుకు మహాప్రభో ఆలయంలో కనీసం తీర్థం పెట్టె సంప్రదాయానికే శఠగోపం పెట్టిన ఆలయ పాలకవర్గం. అందులో ఎండోమెంట్ ఈవో. ఈయనైతే మొత్తం బిజీ. ఏ వీఐపీ వస్తున్నాడు..? ఎంత ఆదాయం వస్తుంది..? ఇదే ఇతగాడి తపన. తాపత్రయం. పీఆర్ఓ, ప్రొటోకాల్ విభాగాలను రంగంలోకి దింపి.. సాక్షాత్తూ రాజన్న గర్భగుడిలోకి తీసుకుని వెళ్లి దర్శనం చేయిస్తారు. సామాన్య ఉద్యోగులు, ఇతరులు వెళితే కూర్చొండి.. పంపిస్తాం అంటారు. కానీ ఆలోపే దర్శనం చేసుకుని రావొచ్చనే సంగతి ఆ పెరుమాళ్ళకే ఎరుక. కేవలం దేవున్ని ఆసరా చేసుకుని వేములవాడ రాజన్న సన్నిధిలో ఎంత అవినీతి అ జరుగుతోంది..? అసలు ఆలయంలో ఎంత మంది అర్చకులు అవసరం.? ఇప్పుడు ఉన్నది ఎందరు..? మరికొందరిని తీసుకునే ప్రయత్నం ఎందుకు జరుగుతోంది అన్న ప్రశ్నలకు ఆ రాజన్నే సమాధానం చెప్పాలి..! అందుకు సాక్ష్యంగా నిలవాలి..!!

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**జననినాదం,సిరికొండ30:** మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తున్నామని తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఖానాపూర్ నియోజకవర్గారికి 200 వందల కోట్ల రూపాయల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసిందన్నారు. పేదల రూపు రేఖలను మార్చేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం 3 కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో కల్వకుంట్ల కవిత విస్తృత పర్యటన



**జననినాదం, మంచిర్యాల ప్రతినిధి 30:** మంచిర్యాల జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం పర్యటనకు వచ్చారు. ఆకస్మిక షెడ్యూల్ లో భాగంగా జిల్లాలో పర్యటించారు. ముందుగా శ్రీరాంపూర్ లో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. శ్రీరాంపూర్ లో బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు కందుల ప్రశాంత్ ఇంటికి వెళ్ళి ఆయన్ని పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మేరకు ప్రశాంత్ పై కేసు నమోదు కాగా ఆయన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా కవితమాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కుట్రతో ఎన్నిఅక్రమ కేసులు పెట్టినా.. వాటిని ఎదుర్కొంటూ జాగృతి నాయకులను కాపాడుకుంటామని స్పష్టంచేశారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని గౌతమినగర్ లో ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబాన్ని కవిత పరామర్శించారు. ముందే నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో వివాహ వేడుకకు ఆమె హాజరైనారు. నూతన వధూవరులను ఆశీర్వదించి హైదరాబాద్ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి వచ్చినప్పటికీ ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడక పోవడం విశేషం. ఇటీవల తాజా రాజకీయ పరిణామాలు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ, కొత్త పార్టీ పెడతారనే ఊహాగానాల మధ్య జిల్లాకు వచ్చిన కవిత కొత్త అంశం ఏదైనా చెబుతారా అని యోచించిన ఫలితం లేకుండా పోయింది.

'నంబాల' మృతదేహాన్ని ఇవ్వకపోవడం బాధాకరం ...

జిల్లా పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జర్నలిస్టు మునీర్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ భావజాలాన్ని బలంగా పాదుగొలిపిన ఘనత మునీర్ కు ఉందన్నారు. దేశ, రాష్ట్ర సమస్యలను అవలోకనం చేసుకుంటూ చక్కని కథనాలుఅందించారని ఆమె చెప్పారు. తెలంగాణా వాదాన్ని వినిపించడంతో పాటు విప్లవోద్యమాల భావజాలాన్ని వ్యాప్తింపజేశారని తెలిపారు. అదేవిధంగా దేశ రాష్ట్ర సమస్యలను ప్రజలకు అందించారని, మునీర్ లాగే మంచిర్యాల జర్నలిస్టులు పని చేయాలని సూచించారు. శాంతి చర్చలకు ప్రతిపాదన చేసిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్ కౌంటర్ లో మృతి చెందితే.. కనీస గౌరవం అనేది లేకుండా ప్రధానమంత్రి మోడీ అంతిమ సంస్కారాలకు నోచకుండ చేశారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకి ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని కవిత ప్రస్తావించారు. దళిత ఎంపీ అయిన తనకు అవమానం జరిగిందని బాధపడ్డారని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఇలాగే చేశారని చెప్పారు. రేవంత్ రెడ్డి కుటుంబం పైన ఆసనాలలో కూర్చుంటే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కింద కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు.

# దివ్యాంగులకు అవసరమయ్యే పరికరాల కోసం దరఖాస్తుల స్వీకరణ



**జననినాదం,తిర్యాణి 30:** తిర్యాణి మండలంలోని దివ్యాంగులకు, వయవృద్ధులకు అవసరమయ్యే పరికరాల కోసం శుక్రవారం రోజున స్థానిక రాయి సెంటర్లో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆలింకో సంస్థ భాగస్వామ్యంతో బాధితుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖకు సంబంధించిన జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి కుమార్ మాట్లాడుతూ తిర్యాణి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి స్పందన బాగా వచ్చిందని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ కోసం తమ శాఖ ఎల్లప్పుడు పనిచేస్తుంటుందని తెలిపారు. మండలంలోని దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి 120 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి దివ్యాంగులకు వయో వృద్ధులకు అవసరమయ్యే పరికరాలను నెలరోజుల వ్యవధిలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలింకో సంస్థ సభ్యులు సాయికుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ అధికారులు సాగర్, అనంత్ రావు, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు ధీటుగా విద్య నిందించాలి

**ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ సూచన**
**మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ**



**జననినాదం,మందమర్రి 30:** కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సింగరేణి ఉన్నత పాఠశాలలు అత్యున్నత విద్యా ప్రమాణాలతో.. ఆశించిన ఫలితాలు సాధించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ సూచించారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సింగరేణి హై స్కూల్ లో లోగో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన మందమర్రి సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఈ సంవత్సరం(2025 జూన్) నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని చెప్పారు. ఈ పాఠశాలలో ఇప్పటి వరకు దాదాపు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో వివిధ హోదాల్లో స్థిరపడ్డారని వెల్లడించారు. సింగరేణి సంస్థలో అనేక మంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని. ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల ఆట స్థలం, చక్కటి తాగునీటి సౌకర్యాలు ఉన్నాయని జీఎం వివరించారు. అదేవిధంగా ఉచిత మధ్యాహ్న భోజనం.. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలని జీఎం దేవేందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సింగరేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# అవశేషాల కోసమే పులిని వేటగాళ్లు హతమార్చారు

**డీఎఫ్ వో నీరజ్ కుమార్**



**జననినాదం,ఆసిఫాబాద్ ప్రతినిధి 30:** పులి అవశేషాల కోసమే పులిని వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చి హతమార్చారని డీఎఫ్ వో నీరజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంచి కల్ పేట్ ఏలూరు అటవీ ప్రాంతంలో 15 రోజుల క్రితం పులిని హతమార్చడానికి 6 గురు వేటగాళ్లు ఆ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి పులిని హతమార్చారు. పులి చనిపోయిన తర్వాత అక్కడి నుంచి వేరేచోటకు తీసుకెళ్లి పులి చర్మం, మీసం, గోళ్ళు, దంతాలను తీశారని తెలిపారు. దానికి మిగతా వారు సహకరించారని చెప్పారు. గతంలో కూడా ఇలాగే విద్యుత్ తీగలు అమర్చి ఓ జింక, నీలాగాయి ని హతమార్చారన్నారు. పులి హతమార్చిన కేసులో ఇప్పటికే 32 మందిని రిమాండ్ పంపించగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. అక్రమంగా విద్యుత్ ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరామన్నారు. వేటగాళ్ల పై ఫారెస్ అధికారుల నిఘా ఉందని, వన్యప్రాణులకు హాని కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎఫ్ వో హెచ్చరించారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 30:** ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులుగా పని చేస్తూ పని చేస్తూ ఈ నెల 31వ తేదీ పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో పోటు రవీందర్ రెడ్డి దంపతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అధికారులతో శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోటు రవీందర్రెడ్డి విధులలో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐక్యత, పోరాటలే ధ్యేయంగా ఆవిర్భవించిందే సీఐటీయూ

**యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ గోపాల్ వెల్లడి**
**కాసీపేట- 1గనిలో ఘనంగా యూనియన్ ఆవిర్భావ దినోత్సవం**
**సీఐటీయూలో పలువురు కార్మికుల చేరికలు**

జననినాదం,మందమర్రి 30: ఐక్యత, పోరాటం అనే నినాదంతో కార్మికులు.. కార్మిక సంఘాల మధ్య ఐక్యత కొరకు సీఐటీయూ ఆవిర్భవించిందని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ గోపాల్ వెల్లడించారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట -1 గనిలో శుక్రవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజ్ గోపాల్ మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన సీఐటీయూ ఆవిర్భవించిందని చెప్పారు. కాసిపేట-1 గని పిట్ కమిటీ గనిపై నూతనంగా ఏర్పాటు చేసిన జెండాను అయిన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏవైతే సిద్ధాంతాల ప్రాతిపదికన యూనియన్ ను ఏర్పాటు చేశారని, వాటినే నేటికీ కొనసాగిస్తూ కార్మికుల మన్ననలు చూరగొంటున్నామని తెలిపారు. సమస్య ఏదైనా కార్మికులకు అవగాహన కల్పించడంలో సిఐటియు ముందుంటుందని, దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ సిఐటియు కార్మికుల హక్కులకై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలోనూ ప్రధాన ప్రతిపక్షంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కార్మిక కాలనీల సమస్యలపై కూడా పోరాడుతుందని నాగరాజ్ గోపాల్ వివరించారు. పైరవీలతో కాకుండా నిక్కచ్చిగా కార్మిక సమస్యలపై పనిచేస్తూ పోరాడుతూ ఉండటం వల్లనే నేడు యువ కార్మికులు యూనియన్ వైపు చూస్తూ భారీ చేరికలతో బలాన్ని ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికే యువ కార్మికులకు ట్రేడ్ యూనియన్ క్లాస్ లు నిర్వహిస్తున్నామని, భవిష్యత్ తరానికి ఆదర్శవంతమైన పని చేసే నాయకులను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రవితేజ, రాజేష్, అజయ్, శ్రావణ్,



వెంకటేశ్వర్లు అనే కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ జడల ప్రవీణ్, పసునూటి శ్రీకాంత్, పిట్ సెక్రటరీ దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నాగవెల్లి.శ్రీధర్, ఎన్నం ప్రశాంత్, సయ్యద్ అమీర్, తాజుద్దీన్ లతో పాటు కాసిపేట -2 పిట్ సెక్రటరీలు బుద్దె సురేష్, ధనిశెట్టి సురేష్, హనుమంతు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 30:** నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం షెట్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని శివ్వారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, కుందారం, నర్సింగాపూర్, షెట్పల్లి, బెజ్జాల గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, గృహ నిర్మాణశాఖ పి.డి. బన్సీలాల్, తహశిల్దార్ వనజారెడ్డి లతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండంలో 588 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మండలంలోని బెజ్జాలలో 16 మంది, కిష్టాపూర్లో 21 మంది, కుందారంలో 41 మంది, నర్సింగాపూర్లో 15 మంది, పౌనూర్లో 24 మంది, షెట్పల్లిలో 34 మంది, శివ్వారంలో 25 మంది, వేలాలలో 22 మంది మొత్తం 198 మంది లబ్దిదారులకు పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు చేపట్టి చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం విడతల వారిగా కొనసాగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి పథకం ఫలాలు అందుతాయని తెలిపారు. 2వ విడతలో సొంత ఇంటి స్థలం కలిగి ఉండి పథకం కొరకు అందిన దరఖాస్తులను కమిటీ ద్వారా పరిశీలించి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. పథకం మంజూరైన లబ్దిదారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను అవసరం మేరకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగి ఉండి పథకానికి ఎంపిక కాని అభ్యర్థులు పూర్తి వివరాలతో తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# విద్యతోనే ఆదివాసుల అభివృద్ధి

**ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్**



**జననినాదం,సిర్పూర్(యు), కెరమెరి30:** విద్యతోనే ఆదివాసుల అభివృద్ధి సాధ్యమని ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడవి భరత్ భూషణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాటగూడ, బాబేఝరి, పిట్టగూడ, గోందుగూడ, పట్నాపూర్, గ్రామాల్లో సందర్శించారు. పదో తరగతి పాసైనా విద్యార్థులకు,ఐటిఐ, ఏటిసి, ఇంటర్, కోర్సుల గురించి వివరించారు. ఇటీవల నిర్వహించిన గురుకుల కౌన్సిలింగ్ లో హాజరు కానీ విద్యార్థుల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్యపై దృష్టి సారించాలన్నారు. సమాజంలో పోటీ తత్వం పెరిగిన నేపథ్యంలో ఆదివాసి విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో పోటీ తత్వాన్ని తట్టుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేయకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పెందోర్ మోతిరాం, పెందోర్ శ్రీనివాస్, ఛహ్కాటి సంజీవ్, సిడం భీంరావు, టెకం భీంరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ఎంపీడీవో అంజత్ పాషా



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి30:** మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో అంజత్ పాషా అన్నారు. శుక్రవారం మండలంలోని అంతాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి అయన మాట్లాడారు. జిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ లోని మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఊరికి కాలువల పూడికతీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు అనంతరం గ్రామపంచాయతీలో చేపడుతున్న అభివఅద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివఅద్ధి పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 31న జిల్లాకు ఇన్చార్జ్ మంత్రి రాక

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 30:** జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 31న ఉదయం 9.30 గం,,
లకు నిర్వహించనున్న సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వరిధాన్యం కొనుగోలు, వ్యవసాయ అవసరాలు (విత్తనాలు, ఎరువులు), ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి కార్యక్రమాల పురోగతిపై పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, వ్యవసాయ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖల అధికారులు, రాజస్వ మండల అధికారులు తమ శాఖల పురోగతిపై పూర్తి వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

# రైతులు సలహాలు సూచనలు పాటిస్తే అధిక దిగుబడి.



కమాన్ పూర్,మే 30: రైతులు సలహాలు సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని కెవికె శాస్త్రవేత్తలు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్మండలం లో నీ గుండారం, సిద్దపల్లి, నాగారం గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కెవికె రామగిరి ఖిల్లా ఆధ్వర్యం లో వికాసిత్ కృషి సంకల్యాప్ అభియాన్" అనే ముందస్తు ఖరీఫ్ రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మంథని వ్యవసాయ శాఖ డివిజన్ ఏ డి ఏ శ్రీమతి అంజనీ, కెవికె రామ గిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డా వెంకన్న, డా పిల్లి.కిరణ్ , హైదరాబాద్ ఐ సి ఏ ర్ ప్రధాన శాస్త్రవేత్తలు డా.సురేష్, డా. బాబ్జీ, డా. పాల్ యాదవ్, డా. గిరీష్ సీనియర్ శాస్త్రవేత్త ఎన్ ఎమ్ ఆర్ ఐ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కి సిద్ధంగా ఉండాలన్నారు. అదేవిధంగా సహజ వ్యవసాయ సాగు పద్ధతులు, ముందస్తు సాగు విధానం గురించి ప్రత్యేకంగా వివరించారుఅదేవిధంగా అధీకృత విత్తన షాప్ ల్లో నే విత్తనాలు కొనుగోళ్లు చేయాలన్నారు. విత్తన రషీద్ పంట కాలం పూర్తి అయ్యేవరకు దగ్గర భద్రంగా పెట్టు కోవాలన్నారు. అధిక దిగుబడులు ఇచ్చే చీడపీడలు తట్టుకునే విత్తనాలు విత్తుకోవాలన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవాలన్నారు. పశువుల పెడ, కోళ్ళ ఎరువు, తదితర సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. నాటు వేయడానికి ముందు పచ్చిరొట్ట ఎరువు పంటలు వేసి భూమి లో కలియ దున్నాలి అన్నారు. పురుగు మందులు అవసరానికి మించి వాడకూడదు అన్నారు. ఎరువులు యాజమాన్యం చీడపీడల యాజమాన్యం పంట తొలి దశల నుండి యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అన్నారు. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాస్త్ర వేత్తల సలహాలు సూచనలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, ఏ ఈ ఓ లు అనుష, శ్వేత మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రము తనిఖీ నిర్వహించిన జిల్లా వైద్యధికారి





మెట్ పల్లి మే 30: మెట్ పల్లి మండలము పరిధిలోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ ఎచ్ పి డాక్టర్లు , సూపర్వైజర్లు మరియు ఏఎన్ఎంల తో సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని , గర్భిణి స్త్రీలకి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయాలని , సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. ఓ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ ను పరిశీలించి టి హబ్కు పంపిస్తున్న శాంపిల్, క్షయ వ్యాధి సంబంధిత కేసుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలవటం వలన తీసుకోవలసిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. అలాగే ఫీవర్ సర్వే మరియు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు దోమల నివారణ మరియు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాధర మండలంల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ కలిసి మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



చొప్పదండి : కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని 33 గ్రామాలకు చెందిన 721 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర మండలం మంగపేటలోని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్క గంగాధర మండలంలోనే 721 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. 721 మందికే కాదు, చొప్పదండి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎవరైనా మాములు అడిగితే మా దృష్టికి తీసుకురండి, లేదా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయండి. సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదని అన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. జ్యోతి పథకంతో 200 మీట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందజేస్తున్నదని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం 44 కిలోల వరకు తూకం వేసి రైతులను నిండా ముంచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసింని తెలిపారు. గంగాధర మండలంలో 2018 లో బిఆర్ఎస్ ప్రభుత్వం 2483 మంది రైతులకు రూ.17 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5744 మంది రైతులకు రూ. 48 కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రుణమాఫీ కాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి రూ.43 కోట్లతో పూర్తి చేయబోతున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించి వదిలేసిన ఓటీల నిర్మాణాల పనులను పూర్తి చేయిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి కోనసీమగా మార్చుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. అతి త్వరలోనే గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, అధికారులు పాల్గొన్నారు..

# రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు

### -మంథని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



మంథని ప్రతినిధి,మే 30: తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చి కుల మతాలకు అతీతంగా మంథని నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు పనిచేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నరని కాంగ్రెస్ పార్టీ,గౌడ సంఘం నాయకుడు మాచిడి రవితేజ గౌడ్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని గీత పరిశ్రమిక సహకార సంఘం కార్యాలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. మంథని గౌడ సంఘం సభ్యులు, నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గౌడ సంఘం నాయకులు రవితేజ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి హృదయాలలో మంత్రి శ్రీధర్ బాబు నిలిచిపోయాడన్నారు. శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాటి బాలయ్య,భీముని గోపాల్ గౌడ్, మెడగొని రాజమౌళి గౌడ్, మాచిడి శంకర్ గౌడ్, మాచిడి మోహన్ గౌడ్, తాటి బుచ్చయ్య గౌడ్, కమ్మగోని రవి గౌడ్, కొండ్ర శ్రీనివాస్ గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, వేముల సమ్మయ్య గౌడ్ లతోపాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో ఖమ్మం కరపత్ర ఆవిష్కరణ



నర్సంపేట మే 30: లంబాడి భాష గోరుబోలిని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలని,శుక్రవారం మదన్నపేట సేవాళాల్ మందిర ప్రాంగాణంలో చలో ఖమ్మం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం లంబాడి భాష గోరుబోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని 10 శాతం గిరిజన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. ఎస్టీల రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 7.5శాతం నుండి 14శాతం పెంచాలని కోరుతూ తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడుభూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. లావని పట్టభూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం జారీచేసిన ట్రైబల్ వెల్ఫేర్ జీవో ఎంఎస్ నెంబర్ 18.తేదీ 16.7. 24 ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. మైదాన ప్రాంతంలో ఎస్టీ ల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి అన్నారు. నూతనంగా ఏర్పాటైన ఎస్టీ గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని,ఎస్టీల గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలన్నారు. ఎస్టీల కోసం ఏర్పాటుచేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని,ఎస్టీల కోసం కేటాయించబడి పెండింగ్లో ఉన్న ట్రైకార్ రుణాలను తక్షణమే నిధులు కేటాయించి నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. పై డిమాండ్ల సాధనకు గిరిజన ప్రజలు విద్యార్థులు మేధావులు ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరై ఛలో ఖమ్మం సభను విజయవంతం చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ నాయక్,మోహన్ నాయక్, ఉద్యోగ సంఘాల గౌరవ అధ్యక్షులు గుగులోతు శీను నాయక్, ఖానాపురం మండలం గిరిజన ఉద్యోగ సంఘాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో చరిత్ర, టూరిజం విభాగ ఏర్పాటుకు వినతి



కరీంనగర్ మే 30: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ ని చరిత్ర పరిరక్షణ సమితి, రాష్ట్ర కమిటీ కలిసి యూనివర్సిటీలో చరిత్ర టూరిజం డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, అలాగే శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శాతవాహన వంశ మూలపురుషుడైన శాతవాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శాతావానుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారని తొందరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి చరిత్ర టూరిజం విభాగాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చరిత్ర పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోతరవేణి తిరుపతి, వ్యవస్థపాకులు డాక్టర్ సందవేణి తిరుపతి, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ టూరిజం ప్రొఫెసర్ గుజ్జెటి తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు , జి.రాజేందర్, టి. పుష్పలత, టి. రమేష్, డా. టి.శ్రీనివాస్, డా.ఏ. కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భార్య ముందు భర్తను కొట్టిన ఎస్సై

### అవమానభారంతో భర్త ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట: కేసు ఏదైనా మొదట కొట్టడమే ఆ ఎస్సై స్టైల్. పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ అత్యుత్సాహం చేపించడం వివాదస్పదమయింది. భార్యాభర్తల కేసులో భార్య ముందే భర్తపై గోపికృష్ణ చేయి చేసుకున్నారు. దాంతో భర్త నాగార్జున-తీవ్ర మన స్థాపం తో స్టేషన్ లోనే పురుగుల మందు తాగాడు. నాగార్జున పరిస్థితి విషమంగా మారడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం బయటకి పొక్కకుండా పోలీసులు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. బాధితుడు నాగార్జున స్వస్థలం పెన్ పహాడ్ మండలం, దోస పహాడ్.

# ఫ్లైఓవర్ కోసం బైపాస్ ఎక్కిన గ్రామాల ప్రజల

### వందలాదిమంది మృతి చెందారని ఆవేదన


### మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి స్పందించి ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి





**కోదాడ** కట్టకొమ్ముల గూడెం గ్రామాల మధ్య కోదాడ శివార్లలో బైపాస్ రోడ్డు పై ఫ్లై ఓవర్ నిర్మించాలని బాబు నగర్ రామాపురం నరసింహపురం కట్ట కొమ్ముల గూడెం ఆర్లగూడెం రామచంద్ర నగర్ కొండాపురం ఉత్తం పద్మావతి కాలనీ తదితర గ్రామాల ప్రజలు వందలాదిమంది బైపాస్ రోడ్డుపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ నిత్యం ఈ రోడ్డుపై నుండి వందలాది మంది ప్రజలు ఆయా గ్రామాల నుండి కోదాడకు విద్యా వైద్యం ఉపాధి కోసం వచ్చి వెళుతుంటారని రోడ్డు దాటేటప్పుడు వేగం వచ్చే వాహనాలు ఢీకొని వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఈ రోడ్డు దాటి ఇంటికి వచ్చేవరకు గ్యారెంటీ లేదని కన్నీటి పర్యాంతమయ్యారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు గత ప్రభుత్వంలో కూడా ఫ్లై ఓవర్ నిర్మించాలని అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి చొరవ చూపి బైపాస్ రోడ్డుపై ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వందలాది మంది మహిళలు పురుషులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న సీఐ శివశంకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు బాధితులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు పాయలు కోటేశ్వరరావు భారత వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వివిధ పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ నిగడాల వీరయ్య తిపిరి శెట్టి సత్యమయ్య చారి సందీప్ అయి నాల ఉపేందర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు బొబ్బయ్య తిప్పిరి శెట్టి వీరయ్య రాయబారపు రాజేష్ పది గ్రామాల ప్రజలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




మంథని ): పొగతాగడం ఆరోగ్యానికి హానికరం. ప్రతీ సినిమా మొదలయ్యే ముందు వచ్చే ఈ మాటలు విని ఎంత మంది పొగ మానేస్తారో అర్థం కాదు. పొగ తాగడం వల్ల హానికరం అని తెలిసి కూడా మానలేకపోతున్నవారు చాలామందే ఉన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది. 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవం గా పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయువాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయ డంకోసం అవగహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారతదేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గింది.

# 2026 నుంచి టోఫెల్‌లో మార్పులు

## వెల్లడించిన ఈటీఎస్



న్యూఢిల్లీ, మే 30: వచ్చే ఏడాది నుంచి ఇంగ్లిష్ భాషా పరీక్ష(టోఫెల్)లో మార్పులు జరగనున్నాయి. విద్యార్థి సామర్థ్యాన్ని రియల్‌టైమ్ ఆధారంగా గుర్తించేందుకు వ్యక్తిగతంగా పరీక్షను నిర్వహించడంతోపాటు కృత్రిమ మేధ(ఏఐ) సహాయంతో ఐడెంటిటీ వెరిఫికేషన్ వంటి మార్పులు తీసుకురానున్నట్లు ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్(ఈటీఎస్) వెల్లడించింది. టోఫెల్, జీఆర్ఈ వంటి పరీక్షలను నిర్వహించే ప్రిన్స్‌టన్‌కి చెందిన ఈటీఎస్ కొన్ని మార్పులు, ఆధునీకరణను గురువారం ప్రకటించింది. వీటిలో కొన్ని ఈ నెల 30 నుంచి అమలులోకి రానుండగా మిగిలివని 2026 నుంచి అమలు అవుతాయి. 2026 నుంచి టోఫెల్ ఐబీటీకి సంబంధించి చదవడం, వినడం విభాగాలలో బహుళ-దశల విధానాన్ని అమలులోకి తీసుకురానున్నది. విద్యార్థి ప్రతిభను అంచ నా వేసేందుకు రియల్ టైమ్ ఆధారిత మార్పులు చేయనున్నది. గ్రూపు డిస్కషన్స్, ప్రాజెక్టు వర్క్ వంటి వాస్తవ విద్యాసంబంధ అంశాలలో విద్యార్థుల ఇంగ్లిష్ భాషా పరిజ్ఞానాన్ని అంచనా వేసేందుకు వీలుగా పరీక్షను నిర్వహించనున్నట్లు ఈటీఎస్ పేర్కొంది. ఇంగ్లిష్ భాషను మాట్లాడే యూనివర్సిటీలలో చేరాలనుకుంటున్న స్థానికేతర విద్యార్థులకు ఇంగ్లిష్ భాష ప్రావీణ్యాన్ని అంచనా వేసేందుకు టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ యాజ్ ఏ ఫారిన్ లాంగ్వేజ్(టోఫెల్) ఓ ప్రామాణికమైన పరీక్ష. 160కి దేశాలలోని 12,000కిపైగా సంస్థలు ఈ పరీక్షను గుర్తిస్తాయి. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాలతోపాటు బ్రిటన్‌లోని 98 శాతం యూనివర్సిటీలు ఈ పరీక్షను ఆమోదిస్తాయి.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు..




జమ్మికుంట మే 30: హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిఒడితల ప్రణవ్ బాబు, ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జద్ మొహమ్మద్, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రియల్ శాఖ మంత్రివర్యులు బిదుద్దిల శ్రీధర్ బాబు, 56 వ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో ప్రజలకు అల్పాహారం పంచి ఘనంగా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి , జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురు సదయ్య, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీం , ముద్దమల్ల రవి , జమ్మికుంట మండల మాజీ ఉపాధ్యక్షులు పొన్నగంటి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మరియు ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య , ఐ ఎన్ టి యు సి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, బుర్ర కుమార్, యాట్ల అశోక్ , తిరుపతి, శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ, మైస సురేష్, పాతకాల ప్రవీణ్, లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మాన్యశ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తెలంగాణ పేద ప్రజానీకానికి రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి ఫలాలు అందించి తెలంగాణ భవితని మార్చే విధానం కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సన్నీ, రోమల రాజకుమార్, పాతకాల రమేష్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాచపల్లి సాగర్, జావేద్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి వెంకటేష్, సూర్యరెడ్డి, సమ్మయ్య మొలుగూరి, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల్లో 3 నెలల రేషన్



వరంగల్, మే 30,: పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీనెల రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నాయి. తెలంగాణలో రెండు నెలలుగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో చాలా మంది బియ్యం తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ తరుణంలో కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. వర్షాకాలంలో ఆహార ధాన్యాల సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జూన్ నెల 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రేషన్ పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించేందుకు బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. ప్రతీనెల కోటాకు వేర్వేరుగా బయోమెట్రిక్ ద్వారా గుర్తింపు చేయాలని ఆదేశించింది. ఈ విధానం ద్వారా రేషన్ లబ్ధిదారుల గుర్తింపు ఖచ్చితంగా జరుగుతుంది, దుర్వినియోగాన్ని నివారించవచ్చు. అధికారులు రేషన్ దుకాణాల్లో సరైన నిల్వలు, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేయాలని సూచనలు వచ్చాయి. వర్షాకాలంలో రవాణా, నిల్వ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గతంలో వర్షాల కారణంగా రేషన్ సరఫరాలో జాప్యం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు నెలల రేషన్‌ను ఒకేసారి అందించడం ద్వారా లబ్ధిదారులకు ఆహార భద్రతను నిర్ధారించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో 2024లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో, ఈ నిర్ణయం సమయోచితమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డు దారులు ఉన్నారు, వీరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందించబడుతుంది. ఈ కొత్త నిర్ణయం ద్వారా ఒక్కో లబ్ధిదారుకు 18 కిలోల బియ్యం మూడు నెలల కోసం ఒకేసారి అందుబాటులో ఉంటుంది. రాష్ట్రంలో 35,000 రేషన్ దుకాణాలు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. గతంలో ఇలాంటి ఒకేసారి పంపిణీ కోవిడ్?19 సంక్షోభ సమయంలో చేపట్టబడింది, అది విజయవంతంగా అమలైంది. నిల్వ సమస్యలు: మూడు నెలల రేషన్‌ను ఒకేసారి నిల్వ చేయడానికి రేషన్ దుకాణాల వద్ద తగిన గిడ్డంగులు, సౌకర్యాలు అవసరం. ప్రభుత్వం ఈ దిశగా అధికారులను ఆదేశించింది. రవాణా సమస్యలను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలి. అవగాహన: లబ్ధిదారులకు ఈ కొత్త విధానం గురించి సమాచారం అందించేందుకు వాటా, స్థానిక మీడియా, గ్రామ సభల ద్వారా ప్రచారం చేయాలి. ఈ నిర్ణయం వర్షాకాలంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానం దుర్వినియోగాన్ని తగ్గించి, సమర్థవంతమైన పంపిణీని సాధ్యం చేస్తుంది. అయితే, రేషన్ దుకాణాల వద్ద సరైన నిల్వ సౌకర్యాలు, రవాణా వ్యవస్థలు లేకపోతే ఈ కార్యక్రమం అమలులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర ప్రణాళిక, అధికారులతో సమన్వయం చేయాలి. గత కోవిడ్ సమయంలో ఇలాంటి విధానం విజయవంతం కావడం ఈ కార్యక్రమం సాఫల్యానికి సానుకూల సంకేతం. ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి, లబ్ధిదారుల శ్రేయస్సు పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అదే సమయంలో ఆహార సరఫరా వ్యవస్థలో సాంకేతికత వినియోగాన్ని బలోపేతం చేస్తుంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన... రాణా



నర్సంపేట మే 30 (ప్రజాక్రాంతి) భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కోశాధికారి తౌటం నిశాంత్ సోదరుడు తౌటం ప్రశాంత్,నవ్య వివాహానికి హాజరైన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,బిజెవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# యూఎస్‌కి దారేదీ..?

ట్రంప్ నిర్ణయాలతో భారతీయ విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
స్టూడెంట్ వీసాల జారీ నిలిపివేసిన అగ్రరాజ్యం
ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై నిశితంగా నిఘా
చట్ట విరుద్ధ పనులు చేసినా, వాటి గురించి చర్చించినా వీసా రద్దు, దేశ బహిష్కరణ
దీంతో యూరప్ దేశాల్లోని చదువులపై మన విద్యార్థుల ఆరా
అమెరికాకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టొద్దు
ఆఫ్ క్యాంపస్‌లో పార్ట్ టైం ఉద్యోగాలు చేయకండి
తెలుగు విద్యార్థులకు కన్సల్టెన్సీ సంస్థల కీలక సూచనలు

హైదరాబాద్ :అమెరికాకు వెళ్లి చదువుకుని తమ డాలర్ డ్రీమ్స్‌ను నెరవేర్చుకోవాలని కలలు కంటున్న భారతీయ విద్యార్థులకు ట్రంప్ నిర్ణయాలు ఇబ్బందికరంగా మారాయి. అక్రమ వలసదారులపై అక్కడి అధికారులు ఉక్కుపాదం మోపుతుండగా ఎక్కడ పట్టుబడతామో అని ఇప్పటికే మన విద్యార్థులు చాలా మంది పార్ట్ టైమ్ జాబ్స్‌ను మానేశారు. ఇదిలా ఉంటే మరోవైపు స్టూడెంట్ వీసాల జారీని అమెరికా నిలిపివేసింది. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంపై పలు వర్సిటీల్లో ఆందోళనలు, కొన్ని వర్సిటీల్లో ఉగ్రవాదానికి మద్దతుగా చర్యలు ఉన్నాయని అమెరికా భావిస్తున్నది. దీంతో విదేశీ విద్యార్థుల లింక్డ్ ఇన్ సహా ఇతర సోషల్ మీడియాల ప్లాట్‌ఫామ్‌ల ఖాతాలను అమెరికా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టూడెంట్ వీసాల జారీని అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. వీసా కోసం దరఖాస్తు చేసిన విద్యార్థుల్లో ఎవరైనా తమ దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారా అనేది అధికారులు వెరిఫికేషన్ చేయనున్నారు.

కొత్త స్టూడెంట్ వీసా అప్లికేషన్‌లో మార్పులు: అమెరికాకు వ్యతిరేకంగా లేరని భావిస్తేనే విదేశీ విద్యార్థులను అమెరికాలో ఉండేందుకు అర్హత కల్పించనున్నారు. మరోవైపు తమ దేశంలో ఉండి చట్ట విరుద్ధ పనుల గురించి ఎవరైనా చాటింగ్ చేసి ఉంటే వారిపైనా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. దీంతో భారత విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్నది. అయితే కొత్త వీసా అప్లికేషన్‌లో మార్పులు చేసి త్వరలోనే వీసా ఇంటర్వ్యూలకు అమెరికా పిలవనున్నట్టు కన్సల్టెన్సీ వర్గాలు తెలిపాయి. అయితే మన దగ్గర వీసాలకు దరఖాస్తు చేసిన వాళ్లు తదుపరి ప్రకటన వెలువడే లోపు వీసా పత్రాల సమర్పణను పూర్తి చేయాలని వారు సూచిస్తున్నారు. అదే సమయంలో యూఎస్ స్టూడెంట్ వీసాపై మాత్రమే నమ్మకం పెట్టుకొని సమయం వృథా చేయొద్దని.. యూరప్ దేశాల్లో చదవులు, అక్కడి పరిస్థితులపై అధ్యయనం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఏటా 40-50 వేల మంది విద్యార్థులు: ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి స్టడీ వీసా కోసం యూనివర్సిటీలను బట్టి రూ. 35 లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చు చేసి మన విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి వెళ్తున్నారు. ఏటా 40-50 వేల మంది తెలుగు విద్యార్థులు అగ్ర రాజ్యానికి వెళ్తున్నారు. చదువుకునేటప్పుడు పార్ట్ టైం జాబ్ చేసుకునే వెసులుబాటు, చదువయ్యాక మూడేండ్ల వరకు పని చేసుకునే వీలు ఉండటంతో మనవాళ్లు అమెరికా వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక పరిస్థితులు మారిపోయాయి. యూఎస్ వరుస ఆంక్షలతో మన విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో వారు యూరప్‌లో విద్యాభ్యాసం గురించి ఆరా తీయడం మొదలుపెట్టారని కన్సల్టెన్సీలు తెలిపాయి.

రూల్స్ పాటిస్తే సమస్యలుండవు: స్టడీ వీసా మీద యూఎస్‌కు వెళ్లిన విదేశీ విద్యార్థులు ఆన్ క్యాంపస్‌లో మాత్రమే పనిచేయాల్సి ఉంటుంది. అంటే యూనివర్సిటీ పరిధిలో ఉండే లైబ్రేరియన్, సర్వింగ్, ప్రొఫెసర్‌ల వద్ద అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి ఉద్యోగాలు మాత్రమే చేయాలి. అలా కాదని ఆఫ్ క్యాంపస్(వర్సిటీకి అవతల)లో పని చేయడం అమెరికా చట్టాల ప్రకారం విరుద్ధం. అయితే మన వాళ్లలో చాలా మంది క్యాష్ ఇన్ హ్యాండ్ పద్ధతిలో క్యాంపస్ బయట పనిచేస్తున్నారు. వీరు పనిచేస్తూ కనిపిస్తే పోలీసులు దేశ బహిష్కరణ చేసి స్వదేశానికి పంపించేస్తున్నారు.

యూఎస్‌కు వ్యతిరేకంగా పోస్టులు పెటొద్దు: అమెరికాకు వెళ్లి చదివాలనుకునేవారు ఆ దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు పెట్టొద్దు. ప్లాన్-బితో రెడీగా ఉండాలి. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్ (ఓపీటీ)తో భయపడాల్సిన అవసరం లేదు. యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) వెబ్‌సైట్‌లో విద్యార్థులు తమ వివరాలను పారదర్శకంగా అప్‌డేట్ చేయాలి. పార్ట్‌టైమ్ జాబ్స్ చేయాలనుకునే వారు ఆఫ్ క్యాంపస్‌లో ఉద్యోగాలు చేయొద్దు. నిబంధనలు పాటిస్తే ఇబ్బందులు ఉండవు.

# కల్వచర్లలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు



కమాన్ పూర్ మే 30. రామగిరి మండలంకల్వచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సంబరంగా బస్టాండ్ వద్ద ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వచర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేకు కటింగ్ చేసి చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న తీరును కొనియాడారు. వారి వ్యక్తిత్వం, తెలంగాణ ప్రజలకోసం నిర్విరామంగా పనిచేస్తున్న సందర్భాలను గుర్తుచేస్తూ శ్రీధర్ బాబు లాంగ్ లివ్ అంటూ నినాదాలిచ్చారు. ఉమ్మడిరాష్ట్రంలో వారి తండ్రి కి ఉన్నగౌరవం, ప్రస్తుతం వారి ఆశయాలను కొనసాగిస్తున్న వారి వారసుడిగా సోదరుడు శ్రీనుబాబుగార్లతో మంథని ప్రజానీకం కోసం, ప్రాంతఅభివృద్ధికై పనిచేస్తున్న దుద్దిళ్ల బాగుండాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలందరితో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు వీరబోయిన రాజమౌళీగౌడ్, ఆసం రాజు, రేండ్ల క్రిష్ణమూర్తి, అనవేనా మొగిళి, వేముల శ్రీనివాస్, రొడ్డ సంపత్, కన్నూరి సంపత్, రేండ్ల వెంకటస్వామి, బూస నందయ్య, కొలిపాక మల్లయ్య, గొట్టేముక్కల మల్లేష్, జంగిలి సదానందం, కొలిపాక ప్రశాంత్, మెండే రాజశేఖర్, సూరం లక్ష్మణ్, ఆర్ల శ్రావణ్, కొట్టె నాగరాజ్, తదీతరులున్నారు.



# కవితకు బలాలు ఏంటే..? బలహీనతలు ఏంటే..?

హైదరాబాద్, మే 30,: కల్వకుంట్ల కవిత. తెలంగాణలో కేసీఆర్ కుమార్తెగా ప్రజలకు పరిచయం అయిన కవిత ఆ తర్వాత కాలంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అటు ఉద్యమంలో, ఇటు రాజకీయాల్లో తనకుంటూ ఓ స్థానం ఏర్పాటు చేసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. తెలంగాణలో ఇక చెప్పనక్కరలేదు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరికీ కవితకు ఉద్యమ రాజకీయాలు, తెలంగాణ రాజకీయాలతో ఉన్న సంబంధాలు తెలుసు. అయితే మైడియర్ డాడీ అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ ఇప్పుడు సంచనలమైంది. బీఆర్ఎస్ పార్టీ చీలుతుందా అన్న చర్చ దగ్గరి నుంచి కవిత కొత్త పార్టీ పెట్టేస్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టే స్థాయికి చేరాయి. అయితే బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుందన్నది మాత్రం ఆమె లేఖ ద్వారానే బహిర్గతమైంది. అయితే ఇప్పటి వరకు దీనిపై పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడటం మినహా అందరూ సైలెంట్ గా ఉన్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు కేసీఆర్ నుంచి కవితకు ఎలాంటి పిలుపు రాలేదు. అయితే కేసీఆర్ దూతలుగా రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జి గండ్ర మోహన్ రావు మూడు గంటల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో తన లేఖను బయటపెట్టిన వ్యక్తులెవరో తెల్చాలని, తన రాజకీయ భవిష్యత్తుపై హమీ ఏంటని, పార్టీలో తన స్థానం ఏంటని కవిత ప్రశ్నించినట్లు తెలిసింది. కేసీఆర్‌తో నేరుగా చర్చించాలని తాను అనుకుంటున్నట్లు వారితో కవిత చెప్పినట్లు సమాచారం. రానున్న రోజుల్లో దీనిపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారు. ఒక వేళ ఈ విషయంలో ఆయన మౌనం దాల్చితే కవిత ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పడే చేప్పలేం. అయితే ఒక వేళ ఈ చర్చలు విఫలమై కవిత పార్టీ పెడితే ఎలా ఉంటుంది? అసలు పార్టీ పెట్టే శక్తి కవితకు ఉందా? తెలంగాణలో కొత్త పార్టీకి అవకాశం ఉందా ? కవిత కొత్త పార్టీ పెడితే ఏ పార్టీ నష్టపోతుంది ? అన్న అంశాలు చూద్దాం.

కవిత ప్లస్ పాయింట్స్ ఏంటంటే?: తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కూతురుగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. అదే రీతిలో పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావుకు ఎలాంటి ఫాలోయింగ్ ఉందో అలాంటి ఫాలోయింగ్ ను కవిత సంపాదించుకున్నారు. కొత్తగా తనను తాను తెలంగాణ ప్రజలకు పరిచయం చేసుకోనక్కరలేని మంచి అవకాశం కవితకు ఉంది. ఇది ఓ పార్టీ పెట్టడానికి మంచి బలాన్ని ఇచ్చే అంశంగా చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమంలో కవిత పాత్రకు మంచి గుర్తింపు ఉంది. తెలంగాణ జాగృతి వంటి సంస్థను స్థాపించి, ఆ సంస్థతో తెలంగాణ భాష, సంస్కృతి, పండుగల పట్ల ప్రజల్లో ఓ చైతన్యాన్ని తీసుకురావడంలో సఫలీకృతం అయ్యారు. ఈ సంస్థ ద్వారా తెలంగాణ ప్రజలో ఓ సంబంధాన్ని ఏర్పరుచుకోగలిగారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు ఈ సెంటిమెంట్ ఏదో రూపంలో ఉపయోగపడుతుంది. కవిత కొత్త పార్టీ పెడితే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరు, ఉద్యమ కేసుల్లో ఉండంటం వంటి అంశాలు ప్రజలను దగ్గర చేసేందుకు ఉపయోగపడతాయి. పార్టీ ప్రారంభానికి ఇది ఓ ఉపయోగపడే అవకాశం ఉంది. కవిత ఇప్పటికే అధ్యక్షురాలిగా ఉన్న తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలోని గ్రామ స్థాయి వరకు తెలంగాణ జాగృతి సంస్థను కవిత విస్తరింపజేశారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ అంతటా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోను, విదేశాల్లోను జాగృతి శాఖలు ఉన్నాయి. కొత్త పార్టీ పెట్టేందుకు ఈ బేస్ కవితకు బాగా లాభిస్తుంది. కొత్తగా పార్టీ ఏర్పాటు చేసే లాంఛింగ్ సమస్యలు ఏవీ కవితకు వచ్చే అవకాశం లేదు. ఇలా తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటుకు లాంఛింగ్ పాడ్ లా ఉపయోగపడుతుంది.

తెలంగాణలో ప్రజాకర్షణ గల మహిళా రాజకీయ నాయకుల కొరత ఉంది. మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునే శక్తి ఉన్న మహిళా నేతలు తెలంగాణలో లేరనే చెప్పాలి. ఈ లోటును కవిత పూడ్చే అవకాశం ఉంది. మహిళలను ఆకట్టుకునే నాయకురాలిగా ఎదిగే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ జాగృతి సంస్థ, మహిళా రిజర్వేషన్లపై చేసిన కార్యక్రమాలు, కవితకు ఉన్న రాజకీయ అనుభవం కొత్త పార్టీ పెట్టేందుకు కలిసి రావచ్చు. ఉద్యమ నాయకురాలిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, శాసనమండలి సభ్యురాలిగా ఉన్న అనుభవం పార్టీ నడపడంలో కొంత బలాన్ని ఇస్తుంది. అంతే కాకుండా కేసీఆర్ కూతరు కావడంతో తన తండ్రి పార్టీని నడిపిన తీరు, సంక్షోభ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు వాటి వల్ల వచ్చిన విజయాలు, ఓటములు దగ్గర నుంచి చూసిన అనుభవం కూడా కలిసి వస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పట్ల విముఖత ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఓ కొత్త ప్రత్యామ్నాయాన్ని చూస్తుంటారు. అలాంటి సందర్భంలో కవిత పెట్టే పార్టీకి ఈ రాజకీయపరిస్థితులు కొంతమేర కలిసి రావచ్చు. అలాంటి నేతలు కొత్త పార్టీలోకి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి చేరికలు కొత్త పార్టీలో జోష్ నింపుతుందనడంలో సందేహం లేదు.బలహీనతలు ఏంటీ...: తెలంగాణలో ఇప్పటికే కేసీఆర్ కుటుంబపై ఉన్న ప్రధాన ఆరోపణ కుటుంబ రాజకీయాలు అనే ముద్ర. బీఆర్ఎస్ నుంచి వీడి కొత్త పార్టీ పెట్టినా కవితకు ఆ ముద్ర తప్పదు. అటు విపక్షాలు, ప్రజల నుంచి వచ్చే రాజకీయ విమర్శలు కొత్త పార్టీ పెట్టే విషయంలో ప్రతికూలం కావచ్చు. లిక్కర్ స్కాంలో ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలతో కవిత జైలుకు వెళ్లి రావడం ప్రధాన ప్రతికూలాంశంగా మారవచ్చు. అయితే కేసు నుంచి కవిత బయటపడే వరకు విపక్షాలు కవితను రాజకీయంగా వెనక్కు నెట్టే అస్త్రంగా లిక్కర్ స్కాం కేసును ఉపయోగిస్తాయనడంలో సందేహం లేదు. కొత్త పార్టీ పెట్టే వ్యక్తి రాజకీయ జీవితం మచ్చ లేనిదిగా ఉంటేనే పార్టీ నడపటం కష్టమైన ప్రస్తుత రాజకీయాల్లో లిక్కర్ స్కాంలో ఆరోపణలతో పార్టీని పెట్టి దాన్ని నడపడం కవితకు కత్తిమీద సామే అని చెప్పాలి.ప్రస్తుత పరిస్థితుల్లో కవిత కొత్త పార్టీ పెట్టేందుకు తెలంగాణలో రాజకీయ వాతావరణం అనుకూలంగా లేదనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలో ఉండటం, బీజేపీ క్రమ క్రమంగా తన బలాన్ని పెంచుకుంటూ ఉన్న తరుణం ఇది. బీఆర్ఎస్ పార్టీ కూడా భారీ బహిరంగ సభను వరంగల్ లో నిర్వహించి ప్రజాకర్షణ శక్తి ఏ మాత్రం తమ చీఫ్ కేసీఆర్‌కు తగ్గలేదని నిరూపించుకుంది. ఈ ఉత్సాహంతో ముందుకు సాగుతుంది ఇలాంటి రాజకీయ వాతావరణంలో కవిత కొత్త పార్టీ పెడితే ప్రజల నుంచి అనుకున్న రీతిలో మద్దత్తు వస్తుందని ధీమాగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.కవిత కొత్త పార్టీ పెడితే బీఆర్ఎస్‌కు నష్టం కలిగించడమే ప్రధాన లక్ష్యం అవుతుంది. ఆ పార్టీ ఓటర్లలోనే ఎక్కువ చీలిక వస్తుందన్నది నిజం. ఆ పార్టీలోని అసంతృప్త నేతలు, కార్యకర్తలు, ఓటర్లు కొద్ది మంది కవిత వైపు తిరగవచ్చు. కాని ఇది బీఆర్ఎస్‌కు, అటు కవితకు లాభం చేకూర్చేది కాకుండా కాంగ్రెస్, బీజేపీలకు లాభించే అవకాశం ఉంది ఏ పార్టీ స్థాపించినా దానికో లక్ష్యం ఉంటుంది. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాల వంటి పార్టీలు ఓ బలమైన కారణాలతో పురుడు పోసుకున్నవి . పక్క రాష్ట్రంలో తీసుకున్నాటీడీపీ , వైసీపీ ఆవిర్భావం వెనుక బలమైన ప్రజా లక్ష్యాలు ఉన్నాయి. అయితే కవిత పెట్టే కొత్త పార్టీ తనకు అన్యాయం జరిగిందని చెబితే ప్రజలు ఆమోదం తెలిపే స్థితిలో లేరు. ఓ బలమైన ప్రజల ఆకాంక్షలను లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాంటి సెంటిమెంట్ ఉంటే తప్ప కొత్త పార్టీ నిలదొక్కుకునే పరిస్థితి ఉండదు.కొత్త రాజకీయ పార్టీ స్థాపన అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. నిధులు భారీగా అవసరం. కేసీఆర్ కుమార్తెగానో లేదా జాగృతి అధ్యక్షురాలిగానో నిధుల సేకరణ అంత సులువుగా సాధ్యమయ్యే పని కాదు. కొత్త నాయకులను, కార్యకర్తలను తన వైపు తిప్పుకోవడం కూడా అంత ఈజీగా జరిగే పని కాదు.

మొత్తానికి అసంతృప్తితో ఉన్న కవిత కొత్త పార్టీ పెడుతారా లేకుంటే టీ కప్పులో తుపాను లా బీఆర్ఎస్ లో ఈ సంక్షోభం ముగియనుందా? అన్నది వేచి చూడాల్సిందే. అయితే కొత్త పార్టీ స్థాపనకుపై అంశాలు ప్రభావితం చూపే అవకాశం మాత్రం ఉన్నాయి. కవిత కొత్త పార్టీ పెట్టడం అనేది మాత్రం సాహసోపేతమైన చర్యగా చూడాల్సిందే. బీఆర్ఎస్‌లో డైనమిక్‌గానే కవిత వ్యవహార శైలి ఉంటుందని గులాబీ నేతలు చెబుతుంటారు. కేసీఆర్‌కు కవిత లేఖ రాయడం, ఆ లేఖ బహిర్గతం కాగానే సైలంట్‌గా ఉండకుండా తన లేఖను బయపెట్టింది కేసీఆర్ చుట్టు ఉన్న దయ్యాలే అని, కోవర్టులే అని మీడియా ముందుకు వచ్చి ధైర్యంగా మాట్లాడటం ఇవన్నీ కవిత ఓ కచ్చిత నిర్ణయానికి వచ్చి చేస్తున్న చర్యలుగానే చూడాల్సి వస్తుంది. పార్టీలో తన స్థానం ఏంటో తెలుసుకునేందుకు ఈ రీతిలో కవిత స్పందన ఉందన్నది బీఆర్ఎస్ కీలక నేతల మాట. ఇనాళ్లు పార్టీలో ఉండి పని చేసిన తన లాంటి నేతను పక్కన పెడితే చూస్తూ తాను ఊర్కునే రకం కాదన్న హెచ్చరిక గత రెండు మూడు రోజుల పరిణామాలు చెబుతున్నాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే కేసీఆర్ లాంటి లెంజడరీ నాయకుడ్ని, కేటీఆర్, హరీశ్ రావు లాంటి రాజకీయ చతురత ఉన్న నేతలను కాదని కవిత తన రాజీకీయ భవిష్యత్తు కోసం పార్టీ పెట్టి వారికి ఎదురెళ్లుతుందా ? అంత సాహసం చేస్తుందా ? అన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో ఉంది.

# అన్నదాత సుఖీభవ పై ఫుల్ క్లారిటీ




నెల్లూరు, మే 30, : అన్నదాత సుఖీభవ పై ఫుల్ క్లారిటీ వచ్చింది. రైతులకు ఏటా పెట్టుబడి సాయంగా 20 వేల రూపాయలు అందించే అన్నదాత సుఖీభవ పథకం అమలుపై స్పష్టత ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. కడప మహానాడు వేదికగా అన్నదాత సుఖీభవ పథకం ఎప్పుడు అమలు చేస్తామనే విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పిఎం కిసాన్ యోజన తొలి విడత నగదు పడిన సమయంలోనే అన్నదాత సుఖీభవ తొలి విడత సాయం అందిస్తామని చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తామని కూడా వెల్లడించారు. సీఎం ప్రకటనతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఖరీఫ్ ప్రారంభం నాటికి తమకు తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులు అందుతాయని వారు నమ్మకం పెట్టుకున్నారువైయస్ జగన్మోహన్ రెడ్డి 2019లో నవరత్నాల పథకంలో భాగంగా రైతు భరోసా పథకానికి హామీ ఇచ్చారు. అధికారంలోకి వస్తే ఏడాదికి 15000 రూపాయలు పెట్టుబడి ప్రోత్సాహంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వపరంగా 7500 కు మాత్రమే పరిమితం అయ్యారు. కేంద్రం అందించే పీఎం కిసాన్ 6000 రూపాయల నగదు తో పాటు 13,500 అందించారు. అయితే తాము అధికారంలోకి వస్తే సాగు సాయం కింద ఏటా 20వేల రూపాయల సాయం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేసేందుకు ఇప్పుడు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. అయితే కేంద్రం అందించే 6000 రూపాయల మొత్తానికి.. మరో 14 వేల రూపాయలను జతచేస్తూ.. 20000 అందించేందుకు నిర్ణయించడం విశేషం జూన్ నెలలో అన్నదాత సుఖీభవ తో పాటు తల్లికి వందనం పథకం అమలు చేస్తామని ఇదివరకే సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే ఇప్పుడు తల్లికి వందనం నగదును జమ చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు అన్నదాత సుఖీభవ పథకం తొలి విడత సొమ్ము విడుదలకు సైతం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు దీనిపై ప్రకటన చేశారు. కేంద్రం అందించే పీఎం కిసాన్ తొలి విడత రెండు వేల రూపాయలతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఐదువేల రూపాయల మొత్తాన్ని కలిపి అందిస్తామని చెప్పుకొచ్చారు. అయితే సాధారణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పిఎం కిసాన్ నిధులను విడుదల చేస్తోంది. ఈ లెక్కన జూన్ మూడో వారంలో పిఎం కిసాన్ అందించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా సైతం అప్పుడే అందించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందిమరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. అధికార యంత్రాంగం అర్హులను గుర్తించే పనిలో పడింది. అర్హుల జాబితా సిద్ధమయ్యాక పీఎం కిసాన్ యోజన నిధులు విడుదల సమయంలోనే అన్నదాత సుఖీభవ నిధులు కూడా విడుదల కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల నమోదు ప్రక్రియలు అధికారులు బిజీగా ఉన్నారు. అర్హుల జాబితా కొలిక్కి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి నివేదించనున్నారు. అదే సమయంలో పీఎం కిసాన్ నిధులు జమ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా జూన్ మూడో వారంలో అన్నదాత సుఖీభవ నిధులు జమ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

నిబంధనలు: ఏపీకి చెందిన రైతులు మాత్రమే అర్హులు. ఐదు ఎకరాల్లోపు చిన్న సన్న కారు రైతులు అర్హులు. లబ్ధిదారు వయసు విధిగా 18 సంవత్సరాలు నిండి ఉండాలి. భూమికి సంబంధించి పక్కా పత్రాలు, పట్టాదారు పాసుబుక్ తప్పనిసరి. రైతు పేరుతో ఆధార్తో అనుసంధానమై ఉండాలి. రైతు పండించే పంటల వివరాలను నమోదు చేయాలి. భూమిని లీజుకు తీసుకున్న కౌలు రైతులకు కూడా ఈ పథకానికి అర్హులు. తప్పనిసరిగా కౌలు రైతు ధ్రువీకరణ పత్రం ఉండాలి. పిఎం కిసాన్ పథకానికి అర్హులైన వారంతా అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులే.కేవలం సొంత భూమి కలిగిన వారికే కాకుండా కౌలు తీసుకుని వ్యవసాయం చేసుకున్న వారికి సైతం ఈ పథకం వర్తిస్తుంది. అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తించేలా ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలను సైతం విడుదల చేసింది. అయితే కౌలు రైతు ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆదాయ పన్ను చెల్లించిన వారికి అన్నదాత సుఖీభవ పథకం వర్తించదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులు. ప్రజా ప్రతినిధులకు సైతం ఈ పథకం వర్తించదు. పదివేల రూపాయల కంటే ఎక్కువ పింఛను పొందే వారికి అన్నదాత సుఖీభవ వర్తించదు. కేవలం కుటుంబాన్ని యూనిట్గా తీసుకుని అమలు చేయనున్నారు. అందుబాటులోకి వెబ్సైట్..ప్రత్యేక వెబ్సైట్ ఉంటుంది. అందులో మన స్టేటస్ కూడా చెక్ చేసుకోవచ్చు. రైతు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ వంటి భూమి పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, మొబైల్ నెంబర్, భూమి వివరాలు, రైతుల పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు నెంబర్ను బ్యాంకు ఖాతాలో అనుసంధానం చేసుకొని ఉండాలి. అర్హులైన రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసుబుక్, బ్యాంక్ పాస్ బుక్ తదితర పత్రాలతో రైతు సేవా కేంద్రంలో అధికారులను సంప్రదించాలి. అక్కడ సిబ్బందికి వివరాలను అందించాలి. అధికారులు రైతులు సమర్పించిన పత్రాలను పరిశీలించి, వివరాలను దృవీకరించుకొని సదరు రైతు పేరును లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు సిఫారసు చేస్తారు. రైతు సేవా కేంద్రాల వారిగా నమోదైన వ్యాపిల్యాండ్ దాటాను ఉన్నతాధికారులు పరిశీలించి.. అర్హులైన వారికి అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితాలో చేరుస్తారు.

## జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కరీంనగర్ మే 30:జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని కరీముల్లా షా దర్గా లో పూల చాదర్ సమర్పించిన ప్రధాన చేసి, స్వీట్స్ పంపిణి చేశారు. శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చెప్పటాలని రాష్టాన్ని ఇంకా అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని ప్రార్థన చేశారు.

ఈ కార్యక్రమంలో సుడా, సిటీ కాంగ్రెస్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నరాజు మల్లయ్య, జిల్లా నగర కాంగ్రెస్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా డబ్బులు జమ చేయాలి

**జూన్ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి.**

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు**



నర్సంపేట మే 30: రైతు భరోసా సమస్యల మీద జూన్ 3న కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ని జయప్రదం చేయాలని కోరుతూ, సి పి ఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ, రైతులపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు.ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. గత సంవత్సరము జిల్లాలో 277,484 ఎకరాలు సాగు చేసిన 1,63, 831 మంది రైతులు రైతు భరోసకు అర్హులుగా గుర్తించగా వారికి 166,49,04000 జమ చేయాలి కానీ 2,02,316 ఎకరాలు సాగుచేసిన 1,41,362 మంది రైతులకు మాత్రమే 1213900000 రూపాయలు మాత్రమే జమ చేశారు.మిగతా 75,168 ఎకరాలు సాగుచేసిన 22 వేల 469 రైతులకు ఇప్పటికీ జమ కాలేదు. ఈ సంవత్సరము నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమము ప్రారంభించారు. విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది.రాష్ట్ర ప్రభుత్వము నేటి కూడా రైతు భరోసా గురించి ఆలోచిస్తున్నట్టుగా కనిపించట్లేదు.వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎడల నిర్లక్ష్య ధోనితో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారికి కూడా రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటలకు బోనస్ ఇస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు.ఒక సన్న ధాన్యానికి మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ గత సంవత్సరం ఇచ్చినారు.అదే విధంగా పత్తి మొక్కజొన్న లాంటి పంటలకు బోనస్ ఇస్తానని చెప్పిన హామీని మర్చిపోయినట్లుగా కనిపిస్తుంది. ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, కొలువుల శివ, హన్మకొండ సంజీవ, పస్తం ఎల్లయ్య, గణిపాక ప్రశాంత్,గట్ల నరసింహ రాములు, జగన్నాథం, కార్తీక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కొవిడ్ రోగిని చంపేయమన్న డాక్టర్!

**2021 నాటి ఆడియో క్లిప్ వైరల్.. కేసు నమోదు**



ముంబై: మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో 2021లో ఓ కొవిడ్ రోగిని చంపేయాలని తన సహ వైద్యునికి చెప్పిన సీనియర్ డాక్టర్‌పై కేసు నమోదైంది. అదృష్టవశాత్తూ ఆమె కోలుకుని, ఇంటికి వెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉద్గిర్ ప్రభుత్వ దవాఖానలో కౌసర్ ఫాతిమా (41) కొవిడ్-19 చికిత్స కోసం 2021లో చేరారు. ఆ సమయంలో మహమ్మారి తీవ్ర స్థాయిలో ఉంది. డాక్టర్ శశికాంత్ దేశ్‌పాండే ఈ దవాఖానలో అదనపు జిల్లా సర్జన్‌గా పని చేశారు. కొవిడ్ కేర్ సెంటర్‌లో డాక్టర్ శశికాంత్ డాంగే పని చేశారు. ఆ సమయంలో దవాఖానలు కొవిడ్ రోగులతో రద్దీగా ఉండేవి. దేశ్‌పాండే తన సహోద్యోగి డాక్టర్ డాంగేకు ఫోన్ చేసినట్లు ఓ ఆడియో క్లిప్ ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వచ్చింది. దీనిలో డాక్టర్ దేశ్‌పాండే మాట్లాడుతూ, 'ఎవరినీ లోపలికి వెళ్లనివ్వొద్దు. దయామీ మహిళను చంపేయ్' అని చెప్పినట్లు వినిపించింది. దీనికి డాక్టర్ డాంగే బదులిస్తూ, ఆమెకు ఆక్సిజన్ సపోర్ట్‌ను తగ్గించామని చెప్పినట్లు వినిపించింది. వీరి మధ్య ఫోన్ సంభాషణ జరిగినపుడు తాను డాక్టర్ డాంగే వద్ద ఉన్నానని రోగి భర్త దయామీ అజిమొద్దిన్ గౌసుద్దీన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. ఏడో రోజున ఈ డాక్టర్లు ఈ విధంగా మాట్లాడుకున్నారన్నారు.

## భారతీయ జంట పెండ్లి బరాత్‌తో హోరెత్తిన వాల్‌స్ట్రీట్..



న్యూయార్క్: న్యూయార్క్‌లోని ఐకానిక్ వాల్‌స్ట్రీట్ ఓ భారతీయ జంట పెండ్లి బరాత్‌తో హోరెత్తింది. ఈ ర్యాలీలో 400 మంది నృత్యం చేస్తున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. బంధుగణమంతా రంగురంగుల దుస్తులు ధరించి, బాలీవుడ్ పాటలకు స్టెప్పులేశారు. వధూవరులు కూడా ఈ వేడుకలో నృత్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఫైనాన్షియల్ స్ట్రీట్‌లో ఈ వేడుక ఆహ్లాదం నింపింది. ఫైనాన్షియల్ హబ్ కాస్త నృత్యవేదికగా మారిందని, భారతీయ సంప్రదాయం ప్రపంచవేదికపై విరాజిల్లుతున్నదని పలువురు పేర్కొన్నారు. మరికొందరు ఇలాంటి ఆహ్లాదం, ఆనందం భారతీయులతోనే సాధ్యమ ని వ్యాఖ్యానించారు. వేడుక కొద్దిసేపట్లోనే ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్‌లో వైరల్‌గా మారింది. ఈ వేడుకను నిర్వహించిన డీజే ఏజే ఇన్‌స్టా పోస్ట్‌లో కామెంట్ చేస్తూ వాల్‌స్ట్రీట్‌లో ఇలాంటి నృత్యవేడుక జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. జీవితంలో ఒక్కోసారి ఇలాంటి అద్భుతాలు జరుగుతుంటాయని పేర్కొన్నారు.

# ఈ సారి నలుగురికి అవకాశం



హైదరాబాద్, మే30: తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి. కేబినెట్ లో ఆరు పదువులు ఖాళీ ఉండగా.. కొత్తగా నలుగురిని తీసుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లనుసైతం కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది.ఢిల్లీ టెన్ జన్‌పథ్‌లోని సోనియాగాంధీ నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పార్టీ వ్యవహారాల జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యారు. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.తెలంగాణ మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ నూతన కార్యవర్గం అంశాలను రాహుల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అంతేకాక నాలుగు మంత్రి పదవుల భర్తీకి సంబంధించి ఏడుగురి పేర్లు ప్రయారిటీలో ఉన్నాయని వివరించారని, దానిపై లిస్ట్ కూడా అందజేసినట్లు సమాచారం. అదేవిధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, తక్కువ సంఖ్యతో కూడిన పీసీసీ కార్యవర్గ లిస్ట్ ను సమర్పించినట్లు తెలిసింది. వేణుగోపాల్ తరువాత టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా రాహుల్ తో భేటీ అయ్యారు. కేబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం, కవిత లేఖ, రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై రాహుల్ ఆరా తీసినట్లు తెలిసింది.రాహుల్‌తో భేటీ తరువాత మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే రెండు సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి చెప్పామని, కేబినెట్ లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే కేబినెట్ కూర్పు ఉ ంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఒకటి రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గం ప్రకటన ఉంటుందని మహేశ్ గౌడ్ వెల్లడించారు.తెలంగాణ కేబినెట్ లో కొత్తగా నలుగురికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నాలుగు మంత్రి పదవులకుగాను ఏడుగురు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు, వీరిలో నాలుగు సామాజిక వర్గాలకు చెందిన నలుగురిని కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. వాస్తవానికి మంగళవారమే కేబినెట్‌లో చోటుదక్కించుకున్న వారి పేర్లపై ప్రకటన రావాల్సి ఉన్నా ఏఐసీసీ చీఫ్ మల్లిఖర్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో వాయిదా పడినట్లు తెలిసింది.బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది.ఖర్గే ఈనెల 30న ఢిల్లీకి వస్తారని తెలుస్తోంది. ఆయన రాగానే మంత్రి వర్గం విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉ ందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని ఆశావహులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## అరుదైన మే నెల పుష్పం

గోదావరిఖని: జిఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ నందు పనిచేయుచున్న సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి అన్నపూర్ణ కాలనీ ఎన్టిపిసి ఇంట్లో పూసినది ఇది కేవలం సంవత్సరమునకు ఒకసారి మాత్రమే మే నెలలో పూస్తుంది పూసిన తర్వాత సుమారు ఒక 20 రోజుల వరకు వాడిపోకుండా ఉంటుంది ఇది ఒక బంతి లాగ గుండ్రంగా పుప్పొడి రేణువులతో చాలా ఆకర్షనీయంగా ఉంటుంది దీనిని చూడటానికి చుట్టు ప్రక్కల వారు వస్తున్నారు.



# తెలంగాణలో లేఖల లొల్లి...

హైదరాబాద్, మే 30,: తెలంగాణలో లేఖల రాజకీయం నడుస్తోంది. సాధారణంగా అధికార పార్టీలో ఉన్న నేతలకు ప్రతిపక్ష నేతలు బహిరంగ లేఖలు రాస్తుంటారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రతిపక్ష పార్టీలు ఓపెన్ లెటర్స్ రాయడం మీడియా హైలెట్ అవడం కామన్. కానీ తెలంగాణలో ఇప్పుడు నయా ట్రెండ్ నడుస్తోంది.సొంత పార్టీ నేతలే ఆయా పార్టీల అధినేతలకు లేఖలు రాస్తున్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల నేతలు వారి పార్టీలో ఉన్న సుప్రీం నేతలకు లేఖాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ లేఖల్లో విమర్శల కంటే ఎక్కువగా ఆవేదన, తమకు జరుగుతోన్న అన్యాయం పైనే గళమెత్తున్నారు నేతలు. తమ తమ పార్టీల్లో లోటుపాట్లు, క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ అగ్రనేతలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు లేఖలు రాస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ తెలంగాణలో పాలిటిక్స్‌లో కాక రాజేసింది. డియర్ డాడీ అని సంభాషిస్తూ పార్టీలో జరుగుతున్న విషయాలను అంశాల వారిగా కేసీఆర్‌కు వివరిస్తూ లేఖ రాశారు కవిత. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో తాను గుర్తించిన విషయాలను పాజిటివ్, నెగెటివ్‌గా క్యాటగరైజ్ చేసి మరీ కేసీఆర్‌కు లేఖ రాశారామె. పార్టీలో లోటుపాట్లు, క్యాడర్ చర్చించుకుంటున్న అంశాలను కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ లేఖ ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.కాంగ్రెస్ నేతలు సైతం ఏఐసీసీ పెద్దలకు తరచూ లేఖలు రాస్తుంటారు. ముఖ్యంగా పార్టీ చీఫ్ ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్,ప్రియాంక గాంధీలకు రాష్ట్ర నేతలు లెటర్లు రాయడం కామనే. లేటెస్ట్‌గా పార్టీ పెద్దలకు తెలంగాణ నుంచి పలువురు నేతలు లేఖలు రాశారట. సీఎం, పీసీసీ చీఫ్‌లను పదే పదే ఢిల్లీకి పిలవడంపై తెలంగాణ కాంగ్రెస్ నేతల అసహనం వ్యక్తం చేస్తూ ఢిల్లీ పెద్దలకు లేసినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ తీసుకునే నిర్ణయాలు ఆలస్యమైతే పార్టీ ఎలా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారట.రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీ, మీనాక్షీ నటరాజన్‌లకు తెలంగాణకి సంబంధించిన పలు అంశాలను లేఖ రూపంలో రాస్తూ మెయిల్ చేసినట్లు పలువురు తెలంగాణ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పార్టీ ఆలస్యంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ నేతలు, ఆశావాహులు నిరాశకు గురవుతున్నారని..ఇప్పటిదాకా పదులసార్లు తెలంగాణ నేతలను ఢిల్లీకి పిలిచి మంత్రివర్గాన్ని విస్తరించ కపోవడం ఏంటని ప్రశ్నిస్తూ లేఖ రాశారట.పార్టీ కమిటీలను ఆలస్యం చేస్తే గ్రేటర్, స్థానిక ఎన్నికలపై ఎఫెక్ట్ పడుతుందని, ప్రభుత్వం ఏర్పాటై 17 నెలలు దాటినా కార్పొరేషన్ ఛైర్మన్లను ప్రకటించకపోవడం పట్ల కూడా లేఖలో అసంతృప్తి వెళ్లగక్కారట. ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లోనే కార్పొరేషన్, నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే ఇప్పటికి చాలామందికి అవకాశం వచ్చేదని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా రాష్ట్ర బీజేపీ నేతలు తరచూ లేఖలు రాస్తుంటారు. కాకపోతే బీజేపీ నేతలు రాసే లేఖలు బయటికి రావు. అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఒకరి మీద మరొకరు అధిష్టానంకు ఇంటర్నల్‌గా లేఖలు రాసిన సందర్భాలు ఉన్నాయ్.అంతేకాదు ఆయనకు ప్రెసిడెంట్ పోస్ట్ ఇస్తే ఈ నష్టమని.. ఈయనకు పదవి కోసం ఆ నష్టమని..అన్నీ లేఖల్లోనే వివరించారట కమలం లీడర్లు. రాజాసింగ్ లాంటి నేతలైతే తాను పార్టీ హైకమాండ్‌కు చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలోనే పెడుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో అన్ని ప్రధాన పార్టీలలో లేఖాస్త్రం ట్రెండింగ్‌లో ఉ ంది. అన్ని పార్టీలలో ఇప్పుడు ఇదే ట్రెండ్ నడుస్తుంది.

# సక్రమంగా విధులు నిర్వహించుకోండి..

**కుటుంబాలను పోషించుకోండి.**

**ఆర్జీ-3, ఎపిఎ జియం కొలిపాక నాగేశ్వరరావు**



కమాన్ పూర్ మే 30. గైర్హాజరై విధుల్లో చేరే సింగరేణి కార్మికులు విధులు సక్రమంగా చేసుకుని తమ కుటుంబాలను పోషించుకోవాలి అని ఆర్జీ 3 ఇంచార్జి బియ్యం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.2024 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరంలో ఏప్రిల్ నెల వరకు కనీసం 50 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎన్ సిఓఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఆర్జీ -3, ఎపిఎ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 282 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 164 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్య సమస్య లు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జియం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, మేనేజర్ జనార్ధన్, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ మతీన్ హుస్సేన్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, పిట్ సెక్రటరీలు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా కోసం.. జనాభిప్రాయం

**1 నుండి 20 రోజుల పాటు నిర్వహణ**



అమరావతి : జనాభా విధానాన్ని రూపొందించేందుకు ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు టిడిపి కూటమి నేతలు రాష్ట్రంలో జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని చెబుతున్న సంగతి తెలిసింది. ఎక్కువ మంది పిల్లల్ని కనాలని సిఎం ప్రజలకు పిలుపునిస్తున్నారు. అదే సమయం లో, రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పిల్లల భవిష్యతు తదితర అంశాలపై అనేక ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా పెరుగుదల ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచా రం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే ఒక సెమినార్ను నిర్వహించిన ప్రణాళికశాఖ ఇప్పుడు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు నిర్ణయించింది. జూన్ ఒకటి నుంచి ఇరవై రోజులపాటు వివిధ స్థాయిల్లో అభిప్రాయాలను సేకరించేందుకు కసరత్తు చేస్తోంది, వీలయినంత వరకుమొబైల్ ఫోన్లకు సంక్షిప్త సమాచార మెసేజ్ ల ద్వారా కూడా అభిప్రాయాలను కోరాలని నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేకంగా ఏడెనిమిది ప్రశ్నలతో ఒక ప్రశ్నావళిని కూడా సిద్ధం చేశారు. ఈ మొత్తం అంశాలను క్రోడీకరించే బాధ్యతను వైద్య ఆరోగ్యశాఖ, మహిళా సంక్షేమ శాఖలకు అప్పగించి నట్లు అధికారులు చెబుతున్నారు. కుటుంబంలో ఒకరు తప్పితే ఇద్దరు మాత్రమే పిల్లలు ఉన్న నేపథ్యం లో జనాభా పెంపు ప్రయత్నాల వల్ల నెలకొనే ప్రభావాలపై ప్రశ్నావళిలో తెలుసుకోవాలని భావిస్తు న్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితి, ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారికి కలిగే ఇబ్బందులు, వాటిని పరిష్కరించాలంటే ప్రభుత్వం నుంచి వారు కోరుకునే సౌకర్యాలు వంటివి ప్రశ్నావళిలో ఉన్నట్లు తెలిసింది.

క్యూఆర్ కోడ్లతో సేకరణ: ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు కూఆర్ కోడ్లతో కూడిన పోస్టర్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మొబైల్ ద్వారా వీటిని స్కాన్ చేసి తమతమ అభిప్రాయాలను వెల్లడించాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. అలాగే గ్రూప్ మెసేజ్ విధానం ద్వారా ప్రజల సెల్ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించాలని కూడా నిర్ణయించారు. దీనికోసం వివిధ నెట్వర్క్ ఆపరేటర్లతో కూడా సంప్రదించినట్లు సమాచారం. ఈ అభిప్రాయ సేకరణ తరువాత మరో వర్క్షాపును నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.